# కందతెచ్చిన కయ్యం

మల్లాప్రగడ
నారాయణరావు

సాయంత్రం సుమారు 6-30 గం॥ అవుతుంది. శీతకాలం కాబట్టి బాగా చీకటిపడింది. 'ఏవమ్మా కులాసాగా వున్నారా? తమ్ముడేడి' అంటూ వచ్చారు మా బావగారు. "ఇప్పుడే ఎటో అలా వెళ్లారు. వచ్చే వేళయింది. లోపలికి రండంటూ" ఆహ్వానించాను. పెళ్ళి అయాక ఆయనతో మాట్లాడడం అదే మొదటిసారి. రాక రాక వచ్చారు మా కొత్తకాపరం చూడడానికి కాబోలు అనుకున్నాను. కూర తెమ్మని వుదయం చెబితేనే జీతాలు అందనిదాకా ఏదివుంటే అదే వండాలి, కూరమాట మరిచిపొమ్మని చెప్పేరు మా ఆయన. బావగారికి విస్తట్లో బొత్తిగా చారుఅన్నం ఎలా పెట్టేది. రాగానే చెబితే మా ఆయన కేం కోపమువస్తుందో, కోపం రాక పోయినా ఆయనకి మాత్రం ఏం తెల్సు? కలకంటూరా? ఎక్కడనించి తెస్తారు యీ రాత్రప్పుడు. అసలు ఆయన ఏదో వచ్చేవేళయిందని చెప్పేను. కాని ఎంత సేపటికి వస్తారో! అనుకుంటూ వంటగదిలోకి వెళ్లాను. మీ బావగార్కి మమ్మల్ని సేవించినంత మాత్రాన తృప్తి వుండదు కాబోలు అన్నట్లు కన్పించాయి సత్తుగిన్నెలో చారు నీళ్లు, వెంటనే వొంపివేద్దామన్నంత కోపం వచ్చింది. ఇదికూడా వొంపేస్తే ఇంకేం పెట్టేది విస్తట్లో- అనిపించింది.

తెలిసి కొన్ని, తెలీక కొన్ని పొరపాట్లు అప్పుడప్పుడు చేస్తూ వుంటాం. తెలియక చేసిన పొరపాట్లకు ఎవరమూ విచారించం. తెలిసి చేసిన పొరపాటుకి విచారించి, దిద్దుకొందుకి ప్రయత్నిస్తాం వీలుంటే. నేను మధ్యాహ్నం చేసిన పొరపాటు జ్ఞాపకమొచ్చింది. నన్ను నేను తిట్టుకొన్నాను. ఎంత తెలివితక్కువ పనిచేశాననుకున్నాను. ఒక్క అర వీశె తీసుకోమని సావిత్రమ్మ ఎంత బతిమాలింది! నా కిష్టంలేక యీ ఘారు కంద దురదవేస్తుందేమో అన్నాను.

"ఏమిటమ్మా, నీ కిష్టంలేకపోతే అదేపోయింది. నోటి కెలాగొస్తే అలాగంటావు. నాకేమీ సెల్లక పోదు నువ్వు కొనకపోతే అసలీయమ్మకు అక్కరలేని బేరం" అంటూ అన్న కూరల మనిషి మాటలు జ్ఞప్తికొచ్చాయి.

అదే అంది. "నేనెలాగా వీశెడు కొన్నాను. కావలిస్తే చెరో అర వీశెడు సర్దుకుందాం. డబ్బులకేమిటి, మీరు పారిపోతారా, మేం పారిపోతామా, తరువాత చూసుకోవచ్చు" అంది అప్పటికీ యిష్టపడక చక్కా యింటికి వచ్చేశాను.

అయినా ఒక్కమాటు పెరటి తన్న సావిత్రమ్మ యింటికి వెళ్లొస్తే బాగుంటుందనుకున్నాను. ఇంతకూ యీ రాత్రప్పుడు వెళ్తే ఆవిడ ఏమనుకుంటుందో? ఒకవేళ యిప్పుడుగాని ఆవిడ యివ్వనంటే తిరిగి రావడం తప్ప ప్రయోజనమేంటి? ఆవిడ కూడ కొంచెం తిక్కమనిషి, ఇప్పుడున్నబుద్ధి మరోక్షణాని కుండదు. ఇంతకూ ఆ భగవంతుడ్ని అనాలి- జీతాలు అందిన తరువాతగాక ముందుగా బావగార్ని తీసుకొచ్చినందుకు. క్రిందటికి కొత్తపాఠమెలా వుందన్న ఓ గురువుగారికి - కొత్త పాఠమూ, పాత పాఠమూ ఒక్కలాగే వుందన్నాడట శిష్యుడు - అలాగేవుంది మా కాపరం, జీతం అందేక, అందకమునుపు.

ఏదైనా ఒకసారి వెళ్లొస్తే మంచిదని పెరటిత్రోవను వెళ్లాను పిలవగానే పల్కడం, తలుపు తీయడం ఒక్కసారే జరిగాయి. విషయమంతా చెవిలో మెల్లిగా చెప్తే అంతా విని "ఇప్పుడెలాగే" అంది

వచ్చే ముందు సావిత్రమ్మ కూడ గట్టిగా పైకి "ఇంకా ఇస్తానన్న

Sastry's HOTEL
శాస్త్రీస్ హొటల్
చిక్ పేట, బెంగుళూరు సిటీలో
ప్రారంభమైంది.

వని వచ్చాను" అన్నాను. "అయితే ఇప్పుడుమాత్రం యియ్యనన్నానా" అంది. తిరిగి వచ్చేద్దామన్నంత కోపం వచ్చింది. ఇంతట్లో చూడు, వీశెడు ఒక్కటే దుంప తూగింది. మరి మా యింట్లో త్రాసులేదుగా యిప్పుడరవీశె తూచియివ్వడాన్కి పొద్దున్న చూసుకుందాం లెద్దూ" అంది.

"తూకం వెయ్యాలా, ఒక్కపిసరు అటో యిటో అయినా మరేం ఫర్వాలేదు. అజ్జాని రెండుముక్కలు కోసేద్దూ" అన్నాను.

ఆ వేళ ఆవిడ గ్రహబలంలో మధ్యాహ్నంనుంచి మార్పులేకపోబట్టి ఒప్పుకుంది.

ఆ కందకూర పొయ్యిమీంచి దింపడం, మా ఆయన రావడం ఒకేసారి జరిగాయి. అన్నదమ్ముల కుశలప్రశ్నల అనంతరం వడ్డన సాగించాను. కాళ్లు కడుక్కొని పీట మీద కూర్చున్నాక నాకుమాత్రం ఎందుకో కొంచెం భయమేసింది. కొంపదీసి దురద వెయ్యదుగదా, కూర. వేసినా ఏంజేసేది? ఇంతకూ, కూరంటూ విస్తట్లో పెడుతున్నాను. భగవంతుడిదే భారమనుకున్నాను.

బావగారు మాత్రం ఒక్క పిడచ నోట్లో పెట్టగానే కాస్త మంచినీళ్లు త్రాగి "ఒరే బుచ్చిబాబు, సుమారు పదిహేనురోజులైంది. ఈ పన్ను ఒకటే సలుపు, అన్నం సరిగా తినలేకపోతున్నాను, ఓమాటు పెద్దాసుపత్రిలో చూపించుకుందామని వచ్చాను. పొద్దున్నే వెళ్ళాలి" అంటూ నావైపు చూసి "నాకు మరేమీ వద్దు. మజ్జిగ వెయ్యమ్మా" అన్నారు. బ్రతుకు జీవుడా అనుకున్నాను. ఇంక మా వారు కూర రెండుముక్కలు నోట్లో పెట్టుకున్నారో లేదో నావైపు ఒక్కసారి తీక్ష్ణంగా చూశారు. ఎంత తీక్ష్ణంగా అంటే చెప్పలేనుగాని – నెలాఖరు రోజుల్లో ఆయన కచేరీకి వెళ్ళేముందు రాత్రికి బియ్యంమాట మర్చిపోకండి అని చెప్పినపుడు ఎలాగ చూస్తారో అలాగే చూశారు. కాని ఏమయితే అదే అవుతుంది, బావగారి భోజనం మాత్రం అయిపోయిందిగదా! అనుకున్నాను.

భోజనాల తరువాత ఎదురైన సమస్య ప్రక్కల ఏర్పాటు గురించి, బావగారు గదిలోనే కూర్చున్నారు. ఆయనమాత్రం ఎందుకో ఒక్కమాటిలా రా – అంటూ పెరట్లోకి పిలిచారు. బహుశా బావగార్కి ప్రక్క ఎక్కడ ఏర్పాటు చెయ్యడం గురించి అనుకొని దగ్గరగా వెళ్లాను. తలుచుకుంటే ఇప్పటికీ బుగ్గ మండుతున్నట్లే వుంది – ఒక్కటి ఛెళ్లుమనిపించేరు చెంపమీద. నాకు వెంటనే అర్థమయింది, తప్పక కంద మహాత్మ్యమే అయివుంటుందని. ఆయన నోటివెంట ఒక్క మాట కూడ రాలేదు. నాకు ఏడుపు అంతకన్నా రాలేదు. కారణం చెట్టంత పెద్దమనిషి ఎదురుగా గదిలో కూర్చుండడమే! కనబడకపోయినా బహుశా బావగార్కి వినపడేవుంటుంది.



"ఏవిటమ్మా, నీ కిష్టంలేకపోతే అదేపోతుంది. నోటికిలా గొస్తే అలాగంటావు. నాకేమీ సెల్లకపోదు నువ్వు కొనకపోతే."

## ★ కంద పెట్టిన కయ్యం ★

అయినా ముభావంగా ఊరుకున్నారు. లేక తగలడం మంచిదే అనుకున్నారేమో! అలా అయితే ఆయనకు చెయ్యలేని మర్యాదకు నేనూ విచారించను.

సావిత్రమ్మ మర్నాడు ఉదయమే ప్రత్యక్షమయింది. డబ్బులకోసమేమో అనుకున్నాను. కాని మొదట ప్రశ్నే కందగురించి వేసింది. నాకు పట్టరాని కోపంవచ్చి మూకుడుతోనే మూతపెట్టిన కూర చూపి, తరువాత జరిగిన సంగతంతా చెప్పాను.

అంతవరకూ సావిత్రమ్మ ఎలాంటి మనిషో తెల్సుకో లేకపోయినా బొత్తిగా జాలిగుండె మనిషని ఇట్టే తెలుసుకున్నాను. ఒక్కమాటుగా ఆమె రెండుకళ్ళూ చెమ్మగిల్లాయి. "దీని కంతకూ నేనే కారణ"మంది.

"నీ తప్పేముంది, అడగ్గానే ఏదో

దారినపోతున్న పెద్దమనిషిని బీటు జవాను లాటీతో వీపు మీద రెండు దెబ్బలు వేశాడు.

"ఎందుకయ్యా! నిష్కారణంగా నన్ను కొడతావ్?" అని ఆ పెద్దమనిషి ప్రశ్నించాడు.

"ఆఁ ఏమీ లేదండి. వెనక కాంగ్రెసువాళ్లు సత్యాగ్రహం చేసేరోజుల్లో నేను ఒకాయనను ఇలాగే లాటీతో నిష్కారణంగా కొట్టాను. ఆయనగారిప్పుడు మినిష్టరైనాడు. మీరుగూడ మినిష్టరు కావాలని నాకోరిక" అన్నాడు.

—"రవి"

యిచ్చావు. కూరంటూ ఆ రాత్రప్పుడు పుట్టింది, అదే చాలు." అన్నాను.

"అది కాదమ్మా, అసలు మధ్యాహ్నం నువ్వన్నప్పుడే నాకూ అనుమానం వేసింది - దురద వేస్తుందేమోనని. అందుకే నిన్ను పట్టుకెళ్లమని బ్రతిమాలేను. నువ్వు వండక చూసి వండొచ్చనని. ఇప్పుడు రావడంగూడ అందుకే వచ్చాను. మీ ఆయన అంతటితో చాలించారుగాని మావాళ్ళైతే సాయంత్రం యీపాటికి పుట్టింట్లో దింపి మరీ వస్తారు. వెళ్లొస్తానమ్మా!" అంటూ చక్కాపోయింది.

నాకుమాత్రం ఇన్నేళ్లు వచ్చి, ఇందరు పిల్లలుపుట్టి, ఇంతకాలమైపోయినా "కందమ్మా, కంద" అని వీధిలో కేక వినిపిస్తే చాలు ఎందుకో ఒక్కసారి ఒళ్లు ఝల్లుమనిపిస్తుంది. ★

ఎంత మనోహరమైన సువాసనయో...




కేలిఫోర్నియన్ పాపి పర్ఫ్యూమ్

మరియొక దివ్యమైన ఇరాస్మిక్ వరపు

CPP. 4-X28 TL